SPECIAL SUPPLEMENT.

Estd. 1930. "Zamin Ryot", Nellore. R. No. M. 3152.

4 పేజీలు అణా: A National Kisan Weekly.

# జమీన్‌రైతు

సంపుటం 13 | సోమవారము: నెల్లూరు : 24–8–42 | సంపాదకుడు:
సంచిక 35 | | నెల్లూరు వెంకట్రామానాయుడు.


## "జమీన్‌ రైతు" పత్రికను ఆపుతున్నాము.

పరిస్థితులు చక్కబడేవరకు వెలువడదు.

13 సం॥లుగా జమీన్ రైతు ఆంధ్రదేశానికి అఖండసేవజేసి పల్లెటూరి ప్రజల ప్రేమానురాగాల చూరగొన్నది. సందర్భం వచ్చినప్పుడు వెనుకాడకుండా మొగమాటపడకుండా సాంఘిక రాజకీయాల్లో నిర్భయంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, నిశితవిమర్శల గుప్పించి, ఎంతో సేవజేసింది. ప్రత్యేకంగా గత ఎలెక్షన్లలో జమీన్ రైతు ప్రతిపల్లెటూరు, ప్రతి కుటుంబం, ప్రతివ్యక్తి హృదయాల్లో దూరి చేసినసేవ తారాపథాన్నంటిన సంగతి ఆబాలగోపాలం ఎరిగినదే.

కాని నేటి పరిస్థితులు తారుమారైనవి. దేశం అల్లకల్లోలంగా నున్నది. దేశసేవే ఒకనేరంగా ఏర్పడుతున్నది. మంచి చెడ్డల విమర్శించడానికి తాఖత్ లేదు. కళ్లెదుట జరిగే సంఘటనలను గూర్చి చెప్పేందుకు వీల్లేదు. కదిలితే బంద్, మెదిలితే బంద్. ఈ అడకత్తెర వ్యూహంలో చిక్కిన పత్రికా నిర్వహణం చేయడమంటే మాటరమా; మాయబ్బతరమా? ప్రతినిమిషం సింహాను యొక్క కరాళ దంష్ట్రిలలో చిక్కిన్న మానవుని జీవితంవలె దుర్భరమౌతున్నది. అందువల్లనే దేశంలోని పత్రికాధిపులంతా ప్రభుత్వ నిర్బంధపు టుత్తర్వులకు అసమ్మతి సూచికంగా పత్రికా మందిరాలకు తాళాలు బిగిస్తున్నారు.

ప్రజలను సేవజేయ లేనప్పుడు, ఉన్నమాట చెప్పలేనప్పుడు, మంచి చెడ్డల గూర్చి సలహాలివ్వడానికి నోచుకోనప్పుడు పీనుగకాడ జాగారమేగాని ఎందుకీ దిక్కుమాలిన పత్రికా నిర్వహణం?

పాఠక మహాశయులారా! కావున్నే 21 తేది సమావేశమైన నెల్లూరు పత్రికాధిపతుల తీర్మానప్రకారం జమీన్ రైతుకూడా కాలపరిమితి లేకుండా యీదినంతో ఆగిపోతున్నది. ఈకఠిన నిర్బంధ పాశాలు అచిరకాలంలోనే తుత్తునియలై పోవుగాక. స్వాతంత్ర్య భానోదయం అచిరకాలంలోనే గలుగు గాక. అప్పుడు తిరుగా తమ పునర్దర్శనం!! శెలవు.

"నీకై నిన్ను యజించుభక్తులకు నే నేమియర్పింతునో
నా కన్నీళ్లవియేంతే? నామడులు నెన్నగ లెక్కయే, లెక్కయే
నా కావ్యంబిదె నీకునిత్తు పరచింతల్ దక్కి నైరాగకే
రావా కారుణ్యానిధీ! మదంబ! ఇటురావో బ్రోవ నీబిడ్డలన్"॥

—పత్రికాధిపతి.

---

## మేమడగవచ్చునా?

గాంధిగారు, వర్కింగ్ కమిటీసభ్యులు ఉపవాసాన్ని ప్రారంభించినారా?

గాంధిగారి మామూలు డాక్టరు చేత వారిని పరీక్ష చేయించి వారిచేత ప్రకటన చేయిస్తారా?

గాంధిగారివద్ద పరిచర్యకు ఎవరెవరున్నారు?

వర్కింగ్ కమిటీ సభ్యులను ఎవరెవర్ని ఎక్కడెక్కడ వుంచియున్నారు.

వారందర్ని ఒకమాటు ప్రైవేటు డాక్టర్ల చేత పరీక్ష జేయించి ప్రకటింపజేస్తారా?

---

## ఆంధ్రప్రజ నిలిపివేస్తున్నాను

ఈనెల 21 తేదీన జరిగిన నెల్లూరు పత్రికాధిపతుల సమావేశంవారి తీర్మానమును అనుసరించి మా "ఆంధ్రప్రజ" పత్రికను తాత్కాలికంగా నిలిపి వేయుట మైనది. వాక్ స్వాతంత్ర్య మున్నూ, పత్రికా స్వాతంత్ర్యమున్నూ, స్వేచ్ఛయూ నోసంగని నేటి భారతప్రభుత్వపరిపాలనలో ఆర్డినెన్సుల మధ్య పత్రికలను నడుపుకొనుటకు యెంతమాత్రము వీలుగనృపట్టుటలేదు.

గౌరవమును నిలబెట్టుకొని, ప్రజామనుగ్యాము గా పత్రికారచన జరుపుటకు వీలులేని పరిస్థితులుద్భవించినవి కాబట్టి, అట్టి సుస్థిర పరిస్థితులేర్పడే టంతవరకు మాపత్రికను తాత్కాలికముగా నిలిపి వేయుడమైనది.

గాన, మా పత్రికయొక్క చందాదారులు గాని, అభిమానులు గాని, చదువరులు గాని, యీ తాత్కాలిక వియోగమునకు క్షమింప వేడుచున్నాము.

నెల్లూరు } డా॥ యం. యస్. మూర్తి,
24-8-42 } ఎడిటర్.

---

## వ్యవసాయకూలీల సమ్మె

పొట్లపూడి, కొత్తపాళెం మున్నగు 5 గ్రామాల్లో వ్యవసాయ కూలీలసమ్మె ప్రారంభింపబడినది. రెండు గ్రామములు రాజీపడ్డారు. ఇంకా 3 గ్రామాలలో సమ్మె సాగుచున్నది.

★

తెనాలి వ్యవసాయకూలీల నాయకుడు యం. బాలబ్రహ్మయ్యంగారు బళ్ళారి జైలునుండి 20_8_42 తేది విడుదలైరి. వీరు డిఫెన్సుఆక్టు ప్రకారం ఏప్రిలు 8 తేదిన 5 మాసాలు శిక్ష విధింపబడియుండెను.

### సవరణ

గతవారం అత్తివరం పెండ్లికట్నం శీర్షికలో వరుని యింటిపేరు ఇందుపూరు అని పడ్డది. అది పొరపాటు. వరుడు ఇలుపూరు మందిరామిరెడ్డి అని చదువుకో వలెను.

---

## అధికపంటలఉత్పత్తివారము

దర్శిలో దిగ్విజయంగా జరుగుట.

నెల్లూరుజిల్లా రైతుసంఘాధ్యక్షులైన రావిపాటి మహానందచౌదరిగారి యాజమాన్యమున అత్యధిక ఆహారపంటల వుత్పత్తి వారము దర్శి గ్రామంలో ఆగష్టు 15 నుండి 17 వరకు జయప్రదముగా జరుపబడెను. ప్రారంభదినము 15 తేది శ్రీ గువ్వల గంగిరెడ్డి గారి అధ్యక్షతక్రింద సభకొరకు ప్రత్యేకముగా నిర్మింపబడిన పందిరిలో సభ జరుపబడెను. సభకు ప్రజలు, ప్రతినిధులు సుమారు 6000 ఆరువేలు హాజరైరి. ప్రార్థనానంతరం జిల్లా రైతు సంఘాధ్యక్షులగు మహానందచౌదరిగారు, ఈవారముజరుపు సందర్భములో రైతుబాంధవులైన శ్రీ ఆచార్యరంగాగారు ప్రభుత్వముతో సంప్రతించి జరిపినయేర్పాట్లు, ఆహారపదార్థములనెందుకు జాస్తిగా పండించవలెన్న ఆవసరము కలిగినదన్ని, సహ్యాభివృద్ధికొరకు ప్రభుత్వము చేయవలసిన యేర్పాట్లనుగురించి, రైతాంగమంతా ప్రస్తుత తిండిలోటును తీర్చుటకు తిండిపదార్థాల వుత్పత్తికి తోడుపడాలని ప్రార్థించిరి. ప్రారంభోపన్యాసములో శ్రీ వేగిరెడ్డి బాలిరెడ్డిగారు (రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి) ఈ వారమునుగురించి విపులంగా వుపన్యసించిరి. తదనంతరము తాలూకా డిప్యూటి తహశీల్దారుగారగు శ్రీ రాములు పంతులుగారున్ను, జిల్లా కొఆపరేటివ్ ఆఫీసరు, అగ్రికల్చరలు డిమాన్‌స్ట్రేటరు, పెరుగుపల్లి శ్రీ రాములు, ఆర్ట్ సైజరుగారగు అప్పలాచార్యులు గారు వుపన్యసించిరి.

16 తేది శ్రీ యం. నాగరాజు (ఆంధ్రవైగల్ మార్కాపురం) గారిచే పాటకచ్చేరి జరుపబడెను వేలకొలదిప్రజలు హాజరైరి. శ్రీ దర్శిడాక్టరుగారు, జిల్లా అసిస్టెంటు హెల్తు ఆఫీసరుగారు కలరా మున్నగు విషయంలపై వుపన్యసించిరి మహానందచౌదరిగారు పైవారమునకు సంబంధించిన విషయాలపై వుపన్యాసమొసంగిరి.

15 తేదినసే వేలకొలదిగల ప్రజాసమూహముతో "అత్యధిక ఆహారపంటల ప్రభ"ను గ్రామంలో వూరేగించిరి. రైతుభజన చేయబడెను. ప్రధమదిన సభలోనే కొన్నితీర్మానాలంగీకరించబడెను.

—పి. వి.

---

### ఓయి పిచ్చి తండ్రీ!

### చైత్రింలో వృక్ష, లతా, గుల్మాదులు పుష్పించవా?

"ఆకుల్ దుల్చించియు కేవలం జడిపి యా యావాసముం బాడ్పుగై
కొకల్ వాపగ నల్లుడించియు యెటుల్ బొక్కించియుం గొల్చింబుపుల్
రాకల్ మాపున మొకలందెవడు చైత్రింబర్థివార్పింప: నా
యా కాలంబున కవ్విగాడును అయుత్నావాప్తిగణ మాతరో."

